అక్రమ అరెస్టులను సహించేది లేదు

తెలంగాణ జాగృతి నేతల అరెస్ట్, శామీర్‌పేటకు తరలింపు

పోలీసులు అరెస్ట్ చేసిన జాగృతి నేతలకు శామీర్‌పేట పోలీస్ స్టేషన్ వద్ద సాంఘీభావం తెలుపుతున్న బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి జహంగీర్, మండల అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ మధుకర్‌రెడ్డి

శామీర్‌పేట, డిసెంబర్ 5: మాజీ మంత్రి హరీశ్‌రావుపై కేసు నమోదు సరికాదని వెంటనే కేసును ఎత్తివేయాలని,అక్రమ అరెస్టులను సహించేది లేదని టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి జహంగీర్ డిమాండ్ చేశారు. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో మజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావుపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేయడంపై గురువారం శామీర్‌పేట పోలీస్ స్టేషన్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. మాజీ మంత్రి హరీశ్‌రావు అరెస్టుతో జాగృతి వ్యవస్థాపకురాలు కవిత, జాగృతి నేతలు పరామర్శించడానికి వెళ్లిన విషయం తెలిసిందే. దీంతో పోలీసులు జాగృతి నేతలైన పెద్దపల్లి మాజీ ఎంపీపీ బండారు శ్రీనివాస్‌గౌడ్, సుచిత్‌రావు, హరీశ్‌గౌడ్, గంగినేని ఉపేందర్, దాడి నిర్మిళ్‌రెడ్డి, మున్నా, కనిమెళి మల్లేశ్, జాగృతి రాష్ట్ర కో కన్వీనర్ బొల్లంపల్లి సందీప్‌కుమార్, తోట హరీశ్‌రావు, రేఖ, సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి ఖుషిసమ్మా, కాంచనల అరెస్ట్ చేసి శామీర్‌పేట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి జహంగీర్, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ మధుకర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు మోహన్‌రెడ్డిలు శామీర్‌పేట పోలీస్ స్టేషన్‌కు చేరుకుని అరెస్ట్ అయిన వారికి సాంఘీభావం తెలిపారు. హరీశ్‌రావుపై పెట్టిన కేసును వెంటనే ఎత్తివేయాలని, పరామర్శించడానికి వచ్చిన వారిని బేషరతుగా వదిలిపెట్టాలని వారు డిమాండ్ చేశారు.

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి

ప్రతాపసింగారంలో ప్రభుత్వ పాఠశాలను పరిశీలిస్తున్న చైర్మన్ బి.కొండల్‌రెడ్డి.

ఘట్‌కేసర్,డిసెంబర్5: పోచారం మున్సిపాలిటీ ప్రతాపసింగారం,కాచివానిసింగారం గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలను చైర్మన్ బి.కొండల్‌రెడ్డి గురువారం పరిశీలించారు.పాఠశాలలోని రికార్డులను, తరగతి గదులు,మూత్ర శాలలు,వంటశాలలో తిరిగి పరిశీలించారు.ఇబ్బందులు,సౌకర్యాలను చైర్మన్ అడిగి తెలుసుకున్నారు.పాఠశాలల అభివృద్ధికి మున్సిపాలిటీ కృషిచేస్తుందన్నారు.

అంగన్‌వాడీ చిన్నారులకు యూనిఫాంలు

షఫీనగర్‌లోని విద్యార్థులకు యూనిఫాం అందజేసిన అధికారులు

మల్కాజిగిరి, డిసెంబర్ 5: అంగన్‌వాడీ కేంద్రాల్లోని విద్యార్థులకు యూనిఫాంలు అందజేస్తున్నామని ప్రాజెక్ట్ ఆఫీసర్ స్వాతి అన్నారు. గురువారం మల్కాజిగిరి సర్కిల్ షఫీనగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలోని విద్యార్థులకు ప్రాజెక్ట్ ఆఫీసర్ యూనిఫాంలు అందజేశారు.ఈ కార్యక్రమంలో టీచర్ విజయలక్ష్మి పాల్గొన్నారు.

విద్యార్థులకు షూస్, బ్యాగుల పంపిణీ

కరీంగూడలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు షూస్, బ్యాగులను పంపిణీ చేస్తున్న బొల్లి మహేశ్

కీసర, డిసెంబర్ 5: కరీంగూడ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్వచ్ఛందంగా బొల్లి మహేశ్ బ్యాగులు, షూస్‌లను బహూకరించడం ఆనందంగా ఉందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి. శ్రీధర్ అన్నారు. కరీంగూడ ప్రభుత్వ పాఠశాలకు విద్యార్థులకు గురువారం ఆ గ్రామానికి చెందిన బొల్లి మహేశ్ షూస్, బ్యాగులను పంపిణీ చేశారు.

అక్రమ కట్టడాలను అరికట్టాలని కాలనీవాసుల ధర్నా

ఉప్పల్, డిసెంబర్ 5: కాలనీల్లో అక్రమ కట్టడాలను అరికట్టడంలో జీహెచ్ఎంసీ ఉప్పల్ సర్కిల్ అధికారులు విఫలమయ్యారని ఆరోపిస్తూ ఉప్పల్‌లోని పలు కాలనీ అసోసియేషన్ల ప్రతినిధులు, కాలనీవాసులు గురువారం ఉప్పల్ సర్కిల్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉప్పల్ గణేష్‌నగర్‌లో నిర్మిస్తున్న నిర్మాణంపై కోర్టు పరిధిలో ఉన్నప్పటికీ, నిర్మాణం చేస్తున్నారని, కానీ అధికారులు చర్యలు తీసుకోవడంలేదని ఆరోపించారు.అధికారులపై చర్యలు తీసుకోవాలని, అక్రమ నిర్మాణాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ల అధ్యక్షులుశ్రీధర్‌గుప్తాపాల్గొన్నారు.

కీసరగుట్టలో నవగ్రహహోమం

కీసర, డిసెంబర్ 5: కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య గురువారం నవగ్రహహోమం నిర్వహించారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

ఉప్పల్, డిసెంబర్ 5: నావికాదళ దినోత్సవం సందర్భంగా నాచారంలో మాజీ సైనికుడు సంతోష్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం కబడ్డీ పోటీలను నిర్వహించారు. రెండు రోజులపాటు ఈ పోటీల్లో నిర్వహిస్తామన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో రమాకాంత్ లోకే, వీరేంద్ర, శ్యామ్, కృష్ణకిశోర్‌రెడ్డి, మధు, విజయ్‌కుమార్, సంతోష్, సాయి చందర్, శ్రీధర్, సురేందర్, శివ, స్నేహిత్‌రెడ్డి, ప్రశాంత్, శ్రీకాంత్, రాజు, నివాస్, ఆకాష్ పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

శామీర్‌పేట, డిసెంబర్ 5: ఆన్‌లైన్ మోసాలు, సైబర్ నేరాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని శామీర్‌పేట డీఐ గంగాధర్ అన్నారు. తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల జగద్గిరిగుట్ట(శామీర్‌పేట) క్యాంపస్‌లో గురువారం సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో యాంటీ డ్రగ్ అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఇష్రత్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ చేతన, అకాడమిక్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి.శ్రవంతి, ఎస్ఐ హారిక, కానిస్టేబుల్స్ సుధ, మాధవి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ సైన్స్ ఫెస్టివల్‌లో మల్లారెడ్డి విద్యార్థుల ప్రదర్శన

మేడ్చల్, డిసెంబరు 5: ఐఐటీ గౌహతిలో జరిగిన అంతర్జాతీయ సైన్స్ ఫెస్టివల్‌కు గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మల్లారెడ్డి కళాశాల మెయిన్ క్యాంపస్‌కు చెందిన విద్యార్థులు పాల్గొని, తమ ప్రతిభను ప్రదర్శించారు.కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ప్రజ్ఞాన్ భారత్ పోటీల్లో తెలంగాణ నుంచి మల్లారెడ్డి కళాశాలకు చెందిన రాజ్‌కుమార్, తరుణ్ పాల్గొని, ప్రదర్శించిన 'ఎడు బ్రైట్ పాత్' ఆహుతుల మన్ననలను అందుకుంది. కృత్రిమ మేథ ఆధారంగా రూపొందించిన ప్రదర్శన వ్యక్తిగత, ఉద్యోగ దిశ నిర్దేశనకు ఉపయోగపడుతుందని విద్యార్థులు రాజ్‌కుమార్, తరుణ్ తెలిపారు. కాగా ఇదే కార్యక్రమంలో భాగంగా అంతర్జాతీయ తయారీదారుల శిఖరాగ్ర సమావేశంలో డేటా సైన్స్ విభాగ విద్యార్థిని అనిష్మ, సీఎస్ఈ విద్యార్థిని రవళి దేవికి పాల్గొనే అవకాశం దక్కింది. అంతర్జాతీయ వేదికపై మల్లారెడ్డి విద్యార్థులు పాల్గొని, ప్రతిభను ప్రదర్శించిన సందర్భంగా గురువారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామస్వామి రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.



అంతర్జాతీయ సైన్స్ ఫెస్టివల్‌లో పాల్గొన్న మల్లారెడ్డి విద్యార్థులు రాజ్‌కుమార్, తరుణ్

భక్తిమార్గంతోనే మానవుడు సన్మార్గంలోకి..

అయ్యప్ప మహాపడిపూజలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే మల్లారెడ్డి

జవహర్‌నగర్, డిసెంబర్ 5: భక్తిమార్గంతోనే మానవుడు సన్మార్గంలో పయనిస్తాడని, అయ్యప్ప ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో మెలగాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. జవహర్‌నగర్ కార్పొరేషన్ మల్కారంలో 'పీవీఎం బ్రదర్స్' ఆధ్వర్యంలో గురువారం అయ్యప్ప మహాపడి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్లారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు జిట్టా శ్రీనివాస్‌రెడ్డి, రాజశేఖర్, ఎల్లస్వామి, మహేశ్, ప్రసాద్, అయ్యప్పమాలధారులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్ ఓసీ చెక్కు అందజేత

బాధితుడి కుటుంబానికి ఎల్ఓసీ చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

నేరేడ్‌మెట్, డిసెంబర్ 5: ఆరోగ్య సమస్యలతో నేరేడ్‌మెట్ డివిజన్ యాప్రాల్‌కు చెందిన హనుమంతరావు కుటుంబానికి గురువారం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ. 2లక్షల ఎల్ఓసీ చెక్కును ఎమ్మెల్యే బాధిత కుటుంబానికి అందజేశారు. ఎమ్మెల్యేకు వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు శోభ గౌడ్ , రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛంద సేవలతోనే గుర్తింపు

త్యాగరాయగాన సభలో ఉత్తమ సేవా పురస్కారం అవార్డును నర్ల సురేశ్‌కు ప్రదానం చేస్తున్న మాజీ మంత్రి వేణుగోపాల చారి

మల్కాజిగిరి, డిసెంబర్ 5: పేదల కోసం స్వచ్ఛంద సేవలు చేయడంతో గుర్తింపు ఉంటుందని మాజీ మంత్రి వేణుగోపాలచారి అన్నారు. గురువారం చిక్కడపల్లిలోని త్యాగరాయగాన సభలో పినాకిని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ స్వచ్ఛంద సేవకుల దినోత్సవం నిర్వహించారు. అల్వాల్ మచ్చబొల్లారంలోని సురేష్ సేవా సమితి వ్యవస్థాపక చైర్మన్ నర్ల సురేష్ 24సంవత్సరాలుగా చేస్తున్న సేవలను గుర్తించి నర్ల సురేష్‌కు ఉత్తమ సేవా పురస్కారం అవార్డుకు ఎంపిక చేశారు. అవార్డును మాజీ మంత్రి వేణుగోపాల చారి చేతుల మీదుగా సురేష్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ జడ్జి మధుసూదన్ రావు, డాక్టర్ రాధా కుసుమ, మురళి మోహన్ రాజు, చంద్రశేఖర్ అధ్యక్షుడు మురళీమోహన్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులకు టీయూటీఎఫ్ మద్దతు

కీసర, డిసెంబర్ 5: సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులకు తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సంఘం మద్దతు ప్రకటిస్తుందని రాష్ట్ర అధ్యక్షులు రామినేని వెంకటేశ్వర్లు, ప్రధానకార్యదర్శి లచ్చుమల్ల వెంకన్నలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాదాపు ఇరవై వేలమంది వివిధ హోదాల్లో తక్కువ జీతాలతో ఎన్నో ఏండ్లుగా ఉద్యోగాలను వెళ్లదీస్తున్నారన్నారు. సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులకు ఈనెల 6,7 తేదీల్లో జిల్లా కేంద్రాల్లో నిర్వహించ తలపెట్టిన నిరసన దీక్షలకు 9 నుంచి తలపెట్టిన నిరవధిక సమ్మెకు సంపూర్ణ మద్దతు ఇస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు వారికి కనీస వేతనంతో ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

సంస్కృతి టౌన్‌షిప్ అసోసియేషన్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం

ఘట్‌కేసర్,డిసెంబర్5: పోచారం మున్సిపాలిటీ సంస్కృతి టౌన్‌షిప్ అసోసియేషన్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా గురువారం నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైంది. ముగ్గురు ఎన్నికల నిర్వహణ అధికారులు అసోసియేషన్ కార్యాలయంలో నామినేషన్లను స్వీకరించారు. ఈ సందర్భంగా మొదటి రోజు అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు బి.హరిప్రసాద్‌రావు తన ప్యానల్ సభ్యులతో నామినేషన్ సమర్పించారు.ఈనెల 6న సాయంత్రం వరకు నామినేషన్ వేయడానికి అవకాశం కల్పించారు.

ఘనంగా పీర్జాదిగూడ మాజీ మేయర్ జన్మదినం

మేడ్చల్, డిసెంబరు 5: పీర్జాదిగూడ మున్సిపాలిటీ కార్పొరేషన్ మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గురువారం సాయి సురక్షా వృద్ధాశ్రమలో పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి, కార్పొరేటర్లు మహేశ్, మధుసూదన్ రెడ్డి, మాధవి రఘుపతి రెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు నదియ జావిద్ ఖాన్, కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి రఘువర్ధన్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు నిర్మల, కార్యకర్తలు పాల్గొన్నారు.

పండ్లు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ హరిశకంర్ రెడ్డి, నాయకులు

భవిష్యత్ తరాలకు సారవంతమైన నేలను అందించాలి

- రైతు వేదికల్లో మృత్తిక దినోత్సవం
- నేలసారం, భూసార పరీక్షలపై అవగాహన

నేల దినోత్సవంలో పాల్గొన్న ఏఎంసీ చైర్మన్ నర్సింహులుయాదవ్, ఏవో రవికుమార్, రైతులు.

కీసర/శామీర్‌పేట, డిసెంబర్ 5 : భవిష్యత్తు తరాలకు సుస్థిరమైన, సారవంతమైన నేలను అందించాల్సిన అవసరం ఉందని మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలుయాదవ్ అన్నారు. ప్రపంచ మృత్తిక(నేల) దినోత్సవం సందర్భంగా మూడుచింతలపల్లి, అలియాబాద్ రైతుల వేదికల్లో రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు రవికుమార్, రమేశ్, ఏఈవో రవియాదవ్, లక్ష్మణ్, ఎఫ్‌టీవో ప్రియాంక, రైతులు పాల్గొన్నారు.

ప్రపంచ మృత్తిక(నేల) దినోత్సవం సందర్భంగా గురువారం మట్టి రకాలు, మట్టి నమూనా సేకరణ,మట్టి పరీక్షలు చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తర్ణాధికారులు వందన, రాజ్‌కుమార్‌లతో పాటు పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్: ప్రపంచ మృత్తిక దినోత్సవం సందర్భంగా ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్, ఎకోక్లబ్ వలంటీర్లు, విద్యార్థులకు సుస్థిర వ్యవసాయంలో మృత్తికల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డా.కె.విజయ కుమార్ హాజరై ప్రసంగించారు. జీవ ఎరువులు, జీవ రసాయనాలు వాటి ప్రాముఖ్యత నేలకు చేసే మేలుపై వివరించారు. ఈ కార్యక్రమంలో విశ్వనాథ్‌కుమార్, కె.గీత, డా.సీహెచ్.సత్యనారాయణ, డా.జి.తిరుపతయ్య, ఎస్.యమున, డా.వి.శ్రీనివాస్‌రావు, పి.వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించాలి

ఎన్ఎఫ్‌సీనగర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో భోజనాన్ని పరిశీలిస్తున్న కమిషనర్ చంద్రశేఖర్

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 5: మధ్యాహ్నం భోజనం నాణ్యత కలిగి ఉండాలని ఘట్‌కేసర్ మున్సిపల్ కమిషనర్ బి చంద్రశేఖర్ సూచించారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ ఎన్ఎఫ్‌సీనగర్ లోని ప్రభుత్వ ప్రైమరీ స్కూల్‌ను గురువారం ఆయన ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. పాఠశాలలో కనీస సౌకర్యాల కల్పనతో పాటు మూత్రశాలలు, వంట గదులను తనిఖీ చేశారు. పాఠశాల పరిసరాలలో పరిశుభ్రతను పాటించాలన్నారు. మధ్యాహ్న భోజనం ఎలా పెడుతున్నారు. నాణ్యత ఉంటుందా, పరిశుభ్రతను పాటిస్తున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీను, ఎన్విరాన్‌మెంట్ ఇంజినీర్ రాజేష్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

మాదకద్రవ్యాల నిరోధక గోడ పత్రికను విడుదల చేస్తున్న ప్రిన్సిపాల్ రాజు

నేరేడ్‌మెట్, డిసెంబర్ 5: యువత మత్తు పదార్థాలకు అలవాటు పడ్డారంటే సమాజం తిరోగమనంలో పయనిస్తోందని మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బండి రాజు అన్నారు. గురువారం కళాశాల ఆవరణలో మాదకద్రవ్యాల నిరోధక గోడ పత్రికలను ఆయన విడుదల చేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ జీఎన్ జగన్, డాక్టర్ సారిక, డా. ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

బస్సు క్లీనర్ అదృశ్యం

రక్షిత్(ఫైల్)

జవహర్‌నగర్, డిసెంబర్ 5: స్కూల్ బస్సు క్లీనర్ అదృశ్యమయ్యాడు. ఈ ఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధి బాలాజీనగర్ మార్వాడీలేన్‌లో చోటుచేసుకుంది. ఎస్‌హెచ్‌వో సైదయ్య కథనం ప్రకారం..జవహర్‌నగర్ కార్పొరేషన్ మార్వాడీలేన్‌లో కొప్పుల లోకేష్, భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తెతో కలిసి నివసిస్తున్నారు. అతని చిన్నకుమారుడు కొప్పుల రక్షిత్(19) ఓస్కూల్ బస్సులో క్లీనర్‌గా పనిచేస్తున్నాడు. ఈనెల 4న తన సెల్‌ఫోన్‌ను ఇంట్లోనే పెట్టి బయటకు వెళ్ళి ఇంత వరకు తిరిగి రాలేదు. దీంతో రక్షిత్ ఆచూకీ కోసం వెతికినా సమాచారం లభించలేదు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

నిరాహార దీక్షకు పెరుగుతున్న మద్దతు

ఘట్‌కేసర్‌లో రిలే నిరాహార దీక్ష చేస్తున్న ఆర్యవైశ్య సంఘం సభ్యులకు సంఘీభావం తెలుపుతున్న శ్రీనివాస్ గుప్తా

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 5: ఘట్‌కేసర్ పట్టణంలో బ్రిడ్జి నిర్మాణం పూర్తి అయ్యే వరకు ఆర్యవైశ్యులు అండగా ఉంటారని జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ గుప్తా తెలిపారు. ఘట్‌కేసర్ పట్టణంలో బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయాలని జేఏసీ చేపట్టిన రిలే నిరాహార దీక్షలో గురువారం పట్టణ ఆర్యవైశ్య సంఘం సభ్యులు బచ్చు నగేష్, కుమార్ గుప్తా, చంద్రశేఖర్ గుప్తా, రవ్వ శరత్ బాబు గుప్తా, రాములు గుప్తా, అవినాష్ గుప్తాలు కూర్చున్నారు. వారికి మద్దతుగా జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ గుప్తా పట్టణంలోని జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళుల ర్పించారు. ప్రజలకు ఇబ్బందికరంగా మారిన సమస్య పరిష్కారానికి ప్రజలు పార్టీలకతీతంగా సమిష్టి కృషి చేయాలని పిలుపునిచ్చారు. శ్రీనివాస్ గుప్తాతో పాటు మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్ గౌడ్, సహకార సంఘం మాజీ చైర్మన్ సార శ్రీనివాస్ గౌడ్, డైరెక్టర్ రేసు లక్ష్మారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ వెంకట్ రెడ్డి, జేఏసీ కన్వీనర్ మారం లక్ష్మారెడ్డి, సభ్యులు సిరాజ్, కమలాకర్, ప్రమోద్ గుప్తా, చిన్న శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీటీసీ గోపాల్ రెడ్డిలు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, సంజీవరెడ్డి, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

డబిల్‌పూర్ పశువైద్య కేంద్రానికి వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ నియామకం

పోస్టింగ్ ఉత్తర్వులను అందజేస్తున్న పశుసంవర్ధక శాఖ అధికారి సుధాకర్

మేడ్చల్ కలెక్టరేట్ : జిల్లాలోని డబిల్‌పూర్ గ్రామ ప్రాథమిక పశువైద్య కేంద్రానికి వెటర్నరీ అసిస్టెంట్‌ను నియమించారు. ఈ మేరకు వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ కల్పనకు గువారం కలెక్టరేట్‌లో పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ సుధాకర్ నియామక ఉత్తర్వులను అందజేశారు.

కేబుల్ వైర్లు తొలగింపు

కాప్రా, డిసెంబర్ 5: కాప్రాసర్కిల్ పరిధిలోని ఆరు డివిజన్లలోని కాలనీల్లో రోడ్లపై వేలాడుతూ కేబుల్ వైర్లను జీహెచ్ఎంసీ సిబ్బంది గురువారం తొలగించారు. ఇది ఇలాగే కొనసాగితే వారి లైసెన్సులు క్యాన్సల్ చేస్తామని కేబుల్ వ్యాపారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సర్కిల్ అధికారులు హెచ్చరించారు.

ఇంటర్ విద్యార్థి అదృశ్యం

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 5: ఇంటర్ విద్యార్థి అదృశ్యమైన ఘటన ఘట్‌కేసర్ పోలీసుస్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ పరశురాం కథనం ప్రకారం.. మండల పరిధి భోగారం గ్రామానికి చెందిన దుర్గం ఐలయ్య కుమారుడు శివకిరణ్(16)ఘట్‌కేసర్ పట్టణంలోని శ్రీ చైత న్య జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సం వత్సరం చదువుతున్నాడు. ఈనెల 4న ఇంట్లో నుంచి కళాశాలకు వెళుతున్నట్లు చెప్పి వెళ్లాడు. సాయంత్రం వరకు తిరిగి ఇంటికి రాలేదు. దీంతో ఆందోళనకు గురైన తల్లిదండ్రులు కళాశాల యజమాన్యానికి ఫోన్ చేయగా ఈ రోజు కళాశాలకు రాలేదని చెప్పారు. దీంతో పరిసర ప్రాంతాలతో పాటు బంధు, మిత్రుల వద్ద వెతికారు. ఎక్కడ ఆచూకీ లేకపోవటంతో గురువారం ఘట్‌కేసర్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యా దు చేశాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

గ్రంథాలయ భవనాల నిర్మాణాలు త్వరగా పూర్తిచేయాలి

మేడ్చల్, డిసెంబరు 5 : నియోజకవర్గంలో నూతనంగా నిర్మిస్తున్న, మరమ్మతులు చేపడుతున్న గ్రంథాలయాలు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరు శ్రీనివాస్ రెడ్డి గురువారం సందర్శించారు. కీసర, దేవరయాంజాల్, శామీర్‌పేట, ఆలియాబాద్‌లో కొనసాగుతున్న నూతన భవన నిర్మాణలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన వీలైనంత త్వరగా పనులను పూర్తి చేసి,గ్రంథాలయాలను పాఠకులకు అందుబాటులోకి తీసుకురావాలని ఇంజనీర్లకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి సురేశ్ బాబు పాల్గొన్నారు.



నిర్మాణ పనులను పరిశీలిస్తున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి

శామీర్‌పేటలో సర్వీస్ రోడ్డు పనులకు మోక్షం

శామీర్‌పేట, డిసెంబర్ 5: ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారుల కృషి అభినందనీయమని శామీర్‌పేట గ్రామస్తులు అన్నారు. శామీర్‌పేట వైఎస్ఆర్ విగ్రహం వద్ద రోడ్డు దాటే క్రమంలో రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ ఇబ్బందులు జరుగుతున్న విషయం తెలిసిందే. దీంతో గ్రామస్తులు మేకల మహేందర్‌యాదవ్, బుర్కనర్సింగ్‌రావు,వల్లపు కుమార్‌లు తూంకుంట మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. స్పందించిన కమిషనర్ శామీర్‌పేట వైఎస్ఆర్ విగ్రహం నుంచి ప్రధాన కూడలి వరకు దాదాపు 200 మీటర్ల సర్వీస్ రోడ్డును అందుబాటులోకి తీసుకురావడానికి కావాల్సిన పనులు చేయించారు.రోడ్డు చదును చేయడంతో పాటు రోడ్డులో ఉన్న కేబుల్ వైరింగ్, చిన్న కల్వరులను మరమ్మతులు చేయించారని తెలిపారు. ప్రజా సమస్యలపై స్పందించినందుకు హర్షం వ్యక్తం చేశారు.



సర్వీస్ రోడ్డు పనులు నిర్వహిస్తున్న సిబ్బంది

PUBLIC NOTICE

All the general public are hereby informed that my client **Smt. Kattamuri Swathi, W/o. Sri Suryanarayana Gupta K,** R/o. H.No.G-I, RK Residency, Vinayaka Nagar, Vizianagaram, A.P.-535 002 is intending to purchase the **Plot No. 66 Part (North side), Land admeasuring 133.5 Sq.yards, equivalent to 111.60 Sq.mtrs. (out of 267.0 Sq.yards), in Survey No. 45 and 48, situated at Shamirpet Village, Shamirpet Mandal, Medchal-Malkajgiri Dist., Telangana** vide Reg. Sale Deed **Doc.No. 3527/2024, Dt: 31-07-2024,** Registered in SRO Shamirpet, from Sri Gaikwada Sathish, S/o. Sri Gaikwada Lingoji, R/o. H.No. 2-79, Shamirpet Village, Shamirpet Mandal, Medchal-Malkajgiri Dist., Telangana-500 078. To this effect my client has paid an advance amount. If any persons having any objection whatsoever for the said sale transaction they may approach the undersigned along with all original documents within 7 (Seven) days from the date of this publication if no objection is received within 7 (Seven) days, my client will proceed for registration of sale deed for the above mentioned property. If any objection is received after 7 (Seven) days of this publication such objections will not be considered.

Sd/- **G.SATYANARAYANA,** Advocate
#2-3-297/1, Krishna Nagar Colony,
Macha Bolaram,
Secunderabad-500 010, Telangana,
Cell No. 9951921076.